# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 20 డిసెంబర్ 2023


## పులివెందులలో సీబీఐ



పులివెందుల, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పులివెందుల పట్టణంలో చాలాకాలం తరువాత సీబీఐ అధికారులు అడుగుపెట్టారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణారెడ్డి వేసిన ప్రైవేటు కేసులో అప్పటి విచారణ అధికారి రాంసింగ్, వివేకా కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిలపై పులివెందుల కోర్టు ఈనెల 15వ తేదీన ఇచ్చిన ఆదేశాల మేరకు పులివెందుల పోలీసుస్టేషన్‌లో పోలీసు అధికారులు కేసు నమోదు చేశారు. క్రిష్ణారెడ్డిని థర్డ్ డిగ్రీ ఉపయోగించి వివేకా కేసులో సంబంధం లేని వారి పేర్లు చెప్పాలని బలవంతం చేసినట్లు అప్పటి సీబీఐ అధికారి రాంసింగ్, కుమార్తె సునీత, అల్లుడు రాజ శేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రైవేటు కేసు వేయగా ఈనెల 15న కోర్టు వారిపై కేసు నమోదు చేసి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని పులివెందుల పోలీసులను ఆదేశించింది. కేసుకు సంబంధించి సీబీఐ అధికారి రాంసింగ్ తరపున మంగళవారం పులివెందుల కోర్టుకు సీబీఐ అధికారులు వివేకా పీఏ క్రిష్ణారెడ్డిని విచారణ సమయంలో సేకరించిన వాంగ్మూలాన్ని కోర్టుకు ఇచ్చినట్లు తెలుస్తోంది. పులివెం దులలో న్యాయమూర్తి లేకపోవడంతో జమ్మలమడుగు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఏదిఏమైనప్పటికీ మళ్లీ పులివెందులలో సీబీఐ అధికారుల కదలికతో మళ్లీ తెరపైకి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు రావడం జరిగిందని చెప్పుకోవచ్చు.

## జనవనరుల శాఖ సేవలను వేగవంతం చేయాలి

**- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త

జలవనరుల శాఖ సేవలను వేగవంతం చేయా లని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని బస్టాండు సమీపంలో ఏర్పాటైన ఇరిగేషన్ ఎస్ఈ జిల్లా జల వనరుల శాఖాధికారికార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హంద్రీనివా కాలువల నిర్మా ణాల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలపై శ్రీకాంత్‌రెడ్డి ఎస్ఈతో చర్చించారు. వెలిగల్లు ప్రాజెక్టు డివిజనల్ కార్యాలయం కూడా రాయచోటిలో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యా లయం ఏర్పాటు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరామయ్య, డీఎస్ కృష్ణమూర్తి, డీఈలు వెంకటేశ్వరరావు, భరత్‌కుమార్, ఏఈలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, ఫయాజ్ అహ్మద్, ఎంపీటీసీ కాకులపల్లె రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో

# మహిళలను ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయండి

**జిల్లా కలెక్టర్ గిరీషా**



రాయచోటి,డిసెంబర్19, ప్రభాత వార్త :

ఈ నెల 26 నుండి జిల్లాలో మెదలుకానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలక్టరేట్ నుండి అడుదాం ఆంధ్రా రెవెన్యూ ఎలక్షన్ అంశాలపై ఎంపీడీఓ తాహాశీల్దార్లు ఆర్డీఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**అసైన్‌మెంట్ భూముల ఈకేవైసిపై 23లోగా నివేదికలు పంపాలి**

**తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం**

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంద్రా కార్యక్రమము రిజిస్ట్రేషన్ బాగా చేశారు. ఇందులో మహిళలకు ప్రాధాన్యత నిచ్చి వారి రిజిస్ట్రేషన్ మరింతగా చేయాలని సూచించారు. ఆడుదాం ఆంద్రా పోటీలలో కబడ్డీ, కొకొ, షటిల్, వాలీ బాల్ క్రికెట్ లాంటి 5 అంశాలలో ఉత్సాహబరితంగా నిర్వహించాలన్నారు. క్రీడల వల్ల శారీరక దృడత్వం వస్తుందన్నారు. అందరికీ ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంద్రా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 20 బుధవారం నాటికి టీం పార్మెషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి సచివాలయం ఆంద్రా కార్యాక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అనంతరం రెవెన్యూ అంశంలో బాగంగా అసైన్మెంట్ ల్యాండ్ రీ వెరిఫికేషన్‌లో బాగంగా ఎట్టి పరిస్థితుల్లో తప్పులు ఉండరాదన్నారు. ఈ అంశంలో ఈ నెల 23 లోపు అన్ని మండలాల నుండి నివేధికలు పంపాలని సూచించారు. ఈ సందర్బంగా విలేజ్ జర్వీస్ డిజిటల్ సిగ్నేచర్ అంశాలపై సమీక్షించారు. ఎలక్షన్ కు సంబంధించి ఓటరు జాబితా అంశంలో పీయస్ఈ, డిఎస్ఈ లో వందశాతం ఫారం 7 జనరేట్ చేయాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉండకుండా చూసే బాధ్యత తాహాశీల్దార్లు, ఆరీఓలపై ఉందన్నారు. క్లస్టర్ వారీగా ఫారం 7 మరియు 8 సాంకేతిక సమస్యలతో పెండింగ్‌లో ఉన్న వాటిపై బిఎల్ఓలతో తాహాశీల్దార్లు నేడు సమావేశం నిర్వహించి వెంటనే పరిష్క రించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్య నారాయణ, జిల్లా స్పోర్ట్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలు

# రైతుల అభ్యున్నతే డిసిసి బ్యాంకు లక్ష్యం

**ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి**

ప్రొద్దుటూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త



పేద మధ్యతరగతి ప్రజలు, రైతుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా డిస్టిక్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పనిచేస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక లింగాపురం కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో బాబార్డ్ సౌజన్యంతో 40లక్షల వ్యయంతో నిర్మించిన బహుళ ప్రయోజన సహకార గోదామును ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణితో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సహకార బ్యాంకుల వల్ల ప్రయోజనాలు, రుణాలుపై అధికారులు ప్రజలకు అవగాహణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పేద, మధ్యతరగతి, చిరు వ్యాపారులకు అవసరమైన రుణాలను డీసీసీ బ్యాంక్ మంజూరు చేస్తుందన్నారు. లింగాపురం చుట్టుప్రక్కల ప్రాంతాలలో పాల వ్యాపారులు కూడ రుణాలు పొంది సరైన సమయంలో చెల్లిస్తూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కమర్శియల్ బ్యాంకులు మంజూరు చేస్తున్న రుణాలతో పాటు ప్రత్యేకంగా రైతులకు భూమిపై రుణం మంజూరు చేస్తున్న బ్యాంకు డీసీసీ బ్యాంక్ ఒక్కటేనని తెలిపారు. మల్లెల ఝాన్సీ మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో సహకార సమైక్యపథం కార్యక్రమాన్ని ప్రారంభించామన్నా రు. ప్రతి ఇంటికి డిసిసి బ్యాంక్ పొదుపుకాఇతాలు తెరవడం, ప్రతి ఖాతాకు రూపే కార్డు అందించడం, అన్ని వ్యాపార అవసరాలకు కరెంటు అకౌం ట్లు, ప్రతి రైతుల కు పంట రుణాలు, ప్రతి ఖాతాకు 2లక్షల వరకు ఉచిత ప్రమాద భీబా పాలసీని కల్పిచడం, 15సంవత్సరాల లోపు పిల్లలకు పొదుపు ఖాతాలు ఏర్పాటు చేయడం డిపాజిట్లను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇచ్చే ఏకైక ప్రభుత్వ బాాంక్ డిసిసి బ్యాంక్ అన్నారు. చిరు వ్యాపారులకు, డ్వాక్రా మహిళలకు, పాలవ్యాపారులకు ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని తెలిపారు. మీ పిల్లలు పొదుపు చేసుకునే నిమిత్తం పొదుపు ఖాతాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పిల్లల చదువులకై పొదుపు ఖాతాలలో జమ చేసిన మొత్తానికి 5రెట్లు రుణం మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో గతంలో నష్టాలలో ఉన్న 72సహకార సొసైటీలలో 13 సొసైటీలు లాబాల బాటలో నడుస్తున్నాయని తెలిపారు. మిగిలిన సొసైటీలను కూడ లాబాలబాటలో నడిపేం దుకు కృషి చేస్తున్నామన్నారు. రైతుల పంటలను నిలువ చేసుకునేందుకు ప్రతి సొసైటీకి నాబార్డ్ ద్వారా ఒక బహుళ ప్రయోజన సహకార గోదామును నిర్మి స్తున్నామని తెలిపారు. రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు, పాల వ్యాపారులు, డ్వాక్రా సంఘాల మహిళలు సహకార కేంద్రబ్యాంకు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి కుటుంబ అభివృద్ధితో పాటు, బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళల కు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్‌యాదవ్, కడప డిసిసి బ్యాంక్ అధికారులు, లింగా పురం సహకార సొసైటీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి డిసిసి బ్యాంక్ ప్రొద్దుటూరు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల శాఖాధికారి కనుసన్నల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు?

## ఆయన చెప్పిన చోట స్టాపింగ్ లేకున్నా ఆగుతున్న వైనం



రైలు కిందపడి మృతి చెందిన లోకోపైలట్ కొండా సుమన్‌కుమార్ (ఫైల్)



సుకుమార్ ప్రమాదానికి కారణమైన సూపర్ ఫాస్ట్ రైలు

రాజంపేట,డిసెంబర్ 19 తర్వాత వార్త:

ఏ శాఖలో పనిచేసే వారికి ఆ శాఖలోనే మృతి ఉంటుందని చెబుతుంటే వినడమే కాదు సామెత అయితే అసలే కాదు నూటికి నూరుపాళ్లు నిజమని ఈ నెల 18న ఓబులవారి పల్లె రైల్వే స్టేషన్ వద్ద ఓ లోకో పైలట్ ప్రాణం తీసిన సూపర్ ఫాస్ట్ రైలు నిజమని నిరూపించింది. వివరాల్లోకి వెళితే సూపర్ ఫాస్ట్ రైలు రైల్వే శాఖలో పని చేసే అందరికంటే పెద్ద అధికారికి ఎక్కడ పడితే అక్కడ ఆగవచ్చునేమో కానీ, మంత్రులకు, సామంతులకు, ప్రజా ప్రతినిధులకు కూడా ఎక్స్ప్రెస్ రైలు ఆగదని తెలిసిన విషయమే రైల్వే శాఖ రూల్స్ వేరని కూడా తెలిసిందే. ఇలాంటి ఎక్స్ప్రెస్ రైలు ఓబులవారిపల్లి మండలంలో ఓ చిన్నపాటి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి మండల స్థాయి అధికారికి ఎప్పుడు పడితే అప్పుడు ఆగి ఆ అధికారిని తీసుకుపోవడం ఆనవాయితా? లేక రైల్వే శాఖ అనుమతా? అన్నది అందరికీ అనుమానమే. ఈ నెల 18న రైల్వే లోకో పైలెట్ సుమన్ (37) అనే వ్యక్తి రేణిగుంట నుంచి నందలూరుకి డ్యూటీకి వెళ్లేందుకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు నందలూరు రైల్వే స్టేషన్లో స్టాపింగ్ లేనందున వెనకనే వస్తున్న అరక్కోణం ప్యాసింజర్ రైలును ఎక్కారు. నందలూరులో దిగేందుకు డ్రైవర్ని ఓబులవారిపల్లి రైల్వేస్టేషన్లో కాస్త ఆపమని రిక్వెస్ట్ చేసినట్టు తెలిసింది. అయితే డ్రైవరు ఆయన్ని దింపేందుకు రైలును ఆపితే తనకు పనిష్‌మెంట్ ఇస్తారన్న అనుమానంతో రైలును ఆపకుండా నెమ్మదిగా పోనిచ్చాడు. ఇంతలో ఆ లోకో పైలట్ రైలు నుంచి దిగబోయి ప్రమాదవశాత్తు అదే రైలు కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కొనఊపిరితో ఉన్న ఆయనను ఓబులవారి పల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు డాక్టర్ గురుమహేష్ తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, అందులో ఓ చిన్న మండల శాఖ అధికారి తనకున్న పలుకుబడితో ఏ రోజు అనుకుంటే ఆ రోజు డ్యూటీకి డుమ్మా కొట్టి కన్యాకుమారీ ఎక్స్‌ప్రెస్ రైలుని ఆపి ఎక్కి వెళ్లిన సందర్భాలు ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరినో ఏ శాఖకు చెందిన వారినో రైల్వే శాఖకు సంబందంలేని చిన్న పాటి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను తనవారి కున్న పలుకుబడితో ఫోన్ కాల్ చేసి అత్యంత ఫాస్ట్ వెళ్లే ఎక్స్ప్రెస్ రైలును చిన్న స్టేషన్లో ఆపి ఎక్కించుకుని జాగ్రత్తగా గమ్యం చేర్చే రైలు రైల్వే ఉద్యోగి (లోకోపైలెట్) కోసం రైలు ఆపకపోవడంతో ఆయన ప్రాణాలే పోగొట్టు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు విమర్శిస్తున్నారు. మృతుడు ఎనిమిదేళ్ల క్రితమే లోకో పైలెట్ ఉద్యోగంలో చేరినట్లుగా మృతుని బంధు వులు తెలిపారు. ఈ విషయమై రైల్వే శాఖ వారిని వివరణ కోరగా ఆ విషయంపై పూర్తి సమాచారం తెలుసుకోవాలంటే గుంతకల్ డివిజన్లో అడగాల్సిందేనని తెలిపారు.

# నెరవేరనున్న ప్రజల చిరకాల స్వప్నం

**డిప్యూటీ సీఎం అంజాద్‌బాష**





కడప డిసెంబర్ 19, ప్రభాతవార్త

బుగ్గ వంకపై పెడెస్ట్రైన్ బ్రిడ్జ్ నిర్మాణంతో నగర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరునుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం రవీంద్ర నగర్ లోని బుగ్గ వంక నది పైన పెడెస్ట్రైన్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి,నగర మేయర్ సురేష్ బాబు,నగర కమిషన్ ప్రవీణ్ చంద్ లతో కలిసి ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా నగర ప్రజలు ఎదురు చూస్తున్న బుగ్గ వంక నదిపై రూ 20 కోట్లతో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. వరదలు వచ్చిన ప్రతిసారీ రవీంద్ర నగర్, నాగరాజు పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని ఈ పరిస్థితిని గమనించి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బుగ్గ వంక నది పరివాహ ప్రాంతానికి రక్షణ గోడలు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన తదనంతరం మన జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తర్వాత బుగ్గ వంక నదికి రక్షణ గోడలు నిర్మాణం కోసం రూ.56 కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేయడం నిజంగా నగర ప్రజలకు వరమన్నారు. బగ్గవంక కు రక్షణ గోడలు నిర్మించడంతో పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు భవిష్యత్తులో నిశ్చింతగా ఉండొచ్చని పేర్కొన్నారు. అలాగే బుగ్గ వంకకు ఇరువైపులా 40 ఫీట్ రోడ్డును రూ.15 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ప్రజలకు పెద్ద నగరాలకు వెళ్లకుండా ఎలాంటి అనారోగ్యం వచ్చిన మన జిల్లా కేంద్రం కడపలో రిమ్స్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందని, కడప నగరంలోనే 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు అలాగే నగర అభివృద్ధికి రూ.2150 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇందులో కూడళ్ళు, రహదారులు, డ్రైన్ల వేగవం తంగా పనులు నడుస్తున్నాయన్నాయని.. ఇందుకు ప్రజలు సహకరిం చాలని కోరారు. రానున్న కాలంలో కడప నగరాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామని ప్రజలందరూ తమకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ... బుగ్గ వంక పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నగర ప్రజలు చాలా ఏళ్లుగా వరదలతో చాలా ఇబ్బందులకు గురయ్యారని వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపుతూ.. నేడు బుగ్గ వంక పెడస్టల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. 2004లో దివంగత నేత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రూ.70 కోట్లతో బుగ్గ వంక రక్షణ గోడలకు అనుమతి మంజూరు చేసి 85% పనులు పూర్తి చేశారన్నారు. కడప నగరాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని నగర ప్రజలకు మౌలిక వస్తువులు కల్పించాలని నగర సుందరీకరణలో భాగంగా వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ అధికారుల చుట్టూ ఆఫీసులు చుట్టూ తిడకుండా సచివాల వ్యవస్థ ద్వారా ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు.. ప్రతి ఒక్కటి ప్రజల ఇంటి వద్దకు చేర్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇందుకు జిల్లా ప్రజలు సహాయక సహకారాలు అందించాలని కోరారు. నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ... బుగ్గ వంకపై నిర్మించనున్న పెడెస్ట్రైన్ బ్రిడ్జిల ప్రణాళికలకు ముఖ్యమంత్రి అంజాద్ భాష, నగర మేయర్ సహాయ సహకారాలు అందించారన్నారు. నగర సుందరీకరణలో బాగంగా కూడళ్లు, రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి దశలో ఉన్నా యని వాటిని పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు నిత్యా నందా రెడ్డి, ముంతాజ్ బేగం, నగర కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ. కోటి విలువైన స్థలం స్వాహాకు రంగం సిద్ధం

**ఆర్‌డిఒకు ఫిర్యాదు చేసిన స్థానికులు**



ఆర్‌డిఒకు ఫిర్యాదు చేస్తున్న మన్నూరు వాసులు



కోటి రూపాయలు విలువైన స్థలం

రాజంపేట అర్బన్, డిసెంబరు 19 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం మన్నూరులో ప్రధాన రహదారిలో కోటి రూపాయలు పైబడి విలువ చేసే ప్రభుత్వ స్థలం స్వాహా చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు అధికారులు ఈ ప్రయత్నాన్ని నిలువరించాలని కోరుతూ రెవెన్యూ అధికారులను ఆశ్రయించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు ఆర్‌డిఓ రామక్రిష్ణారెడ్డికి ఫిర్యాదు చేసిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మన్నూరు గ్రామ పొలంలో సర్వేనంబరు 122లో 15 సెంట్లు, సర్వే నంబరు 125లో 13 సెంట్లు ప్రభుత్వ పొలం ఉంది. అనాదిగా ఈ స్థలంలో మన్నూరు గ్రామస్థులు పోతులరాజు (రాజులయ్య)కు బలంగా గ్రామదేవునిగా పూజలు చేస్తారు. ముఖ్యంగా పెళ్లికానివారు ధీర్ఘకాలికంగా సమస్యలు ఎదుర్కొంటున్నవారు స్వామిని వేడుకుని 101 టెంకాయలు కొడితే తప్పనిసరిగా కోరిన కోర్కెలు నెరవేరుతాయనే ప్రగాఢ నమ్మకం మన్నూరువాసుల్లో ఉంది. ప్రధాన రహదారి పక్కనే ఈ స్థలం ఉంది. ఈ స్థలంపై అధికారపార్టీకి చెందిన వారి కన్ను పడిందని, వెనుక ఉన్న వారి స్థలాన్ని విలువ పెరిగేందుకు ఈ స్థలాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆర్‌డిఒకు వివరించారు. గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే నంబరు 122లో ఉన్న గ్రామదేవతల విగ్రహాలు, ఆనవాళ్లను ఆర్‌డిఒకు సూచించారు. ఆర్‌డిఒ విచారిస్తామని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదు చేసిన మన్నూరు గ్రామస్థులు పేర్కొ న్నారు. అనంతరం తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డిని కూడా వారు కలిసి సమస్యను వివరించారు. విలువైన స్థలం కావడమేగాకుండా దశాబ్దాలుగా గ్రామం దేవునిగా భావించి ఇక్కడ వివిధ కార్యక్రమాలు నమ్మకంతో చేస్తారని, ఇలాంటి స్థలాన్ని కాపాడాలని కోరారు. దీనిపై విచారించి ఆర్‌డిఒ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

# పునరావాస గ్రామాల అభివృద్ధికి రూ.వంద కోట్లు

**– నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ... పర్యవేక్షణ లోపంతో నాసిరకంగా పనులు**





ఓబులవారిపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న కాపుపల్లె హరిజనవాడ అరుంధతీవాడ పునరావాస గ్రామాలకు సంబంధించి నూతనంగా ఏర్పడిన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఏపీఎండీసీ రూ.వంద కోట్లు గ్రామాల అభివృద్ధికి కేటాయించడంతో కొందరు కాంట్రాక్టర్లు నాసిరకంగా రోడ్లు వేస్తూ జేబులు నింపుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లకు కోట్లు.. గ్రామాల్లో రోడ్లకు తూట్లు. పర్యవేక్షణ లోపంతో మట్టి రోడ్లు సైతం నాసిరకంగా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాణ్యతకు తిలోదకాలిస్తూ అందిన కాడికి దండుకుంటు నాసిరకంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కాంట్రాక్టర్ల నిర్వాకంతో ఎటుచూసినా నాసిరకం పనులు దర్శనమిస్తున్నాయి. అటు హౌసింగ్, ఇటు పీఆర్ అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ నాణ్యతకు తిలోదకాలిచ్చి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సీసీ రోడ్లు, మట్టి రోడ్లు మౌలిక సదుపాయాలు నాణ్యతగా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

చాపాడు డిసెంబర్ 19, ప్రభాతవార్త



సమస్యల పరిష్కారంలో భాగంగా వారం రోజులుగా అంగన్వాడీలు వివిధ రకాలుగా సమ్మె చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెకు సంఘీ బావంగా ఏఐటీ యూసీ నాయకులు సుబ్బరాయుడు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, కిశోర బాలికలకు సేవ చేస్తున్నప్పటికి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు పరిష్క రించకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో చాపాడు యూనియన్ నాయకులు సుజాత, సరస్వతి, ఝాన్సీ, ఛాయ శ్రీదేవి వివిధ గ్రామాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి

ముద్దనూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి



ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల పురోగతి గురించి సిబ్బంది తో మండళవారం నాడు సమావేశాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సామావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు సీఎం యాప్ అప్డేట్ చేసి 100శాతం పురోగతి సాధించాలని కోరారు. డిజిటల్ కియోస్క్ మిషన్స్‌ను కూడ అప్డేట్ చేయాలని కోరారు. రబీలో సాగుచేసిన అన్ని పంటలను కూడ సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పంట నమోదు చేయాలని అలాగే ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది పనిచేయాలని కోరారు. మండలంలో కౌలు కార్డులు ఉన్న రైతులు ఎవరైన కొత్తగా తీసుకొని ఉంటే అటువంటి రైతులు రైతుభరోసా పథకం పొందేందుకు ఆర్బీకే సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఆర్బీకే సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సేవకులుగా పనిచేయాలని కోరారు. ప్రతి రైతుతో మంచిగా పనిచేసి వారి మన్ననలు పొందాలని సిబ్బందికి తెలిపారు. ఎరువులకు సంబంధించి విత్తనాల పంపిణీకి సంబంధించిన బకాయిలు పెండింగ్‌లేకుండా చెల్లించాలని సూచించారు. సకాలంలో అన్ని రకాల పనులు కూడ చేసి రైతులతో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

### డీఈఓ రాఘవరెడ్డి



చాపాడు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శ నలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిధిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు జిల్లా స్థాయి వైజ్ఞాణిక ప్రదర్శనలు 2023, 24ను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శాస్త్రీయ భావాలను పెంపొందించడానికి ఇలాంటి వైజ్ఞాణిక ప్రదర్శ నలు ఎంతగానో దోహదపడాయన్నారు. ఈ ప్రదర్శనల నందు జిల్లా నలువైపులా 36 మండలాల నుండి ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క ప్రదర్శణ చొప్పున 99 ప్రద ర్శ నలు ప్రదర్శింప బడ్డాయి. ఈ ప్రదర్శనల యందు వివిధ ఇంజనీరింగ్ కళాశా లల నుండి ఎంపికచేయబడిన జ్యూరి కమిటి సభ్యులు ప్రదర్శనలను పరిశీలించి ఉత్తమమైన వాటిని విభాగాల వారీగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహు మతులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ వైజ్ఞాణిక ప్రదర్శనల యందు జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 28, 29వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించవలసి ఉంటుందన్నారు. మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాకరాపేటకు చెందిన జీ.శిరీష సాధించింది. ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు) చెన్నూరుకు చెందిన సీ,వర్శిణి, బీసీ వెల్ఫేర్ స్కూల్ బి.రాహిత్య తృతీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులతో పాటు గైడ్ టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏపీ హార్టీ కల్చర్ అడ్వైజర్ శివప్రసాద్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఉపవిద్యాశాఖ అధికారి కృష్ణప్ప, జిల్లా సైన్స్ అధి కారి మహేశ్వర్‌రెడ్డి, చాపాడు మండల విద్యా శాఖాధి కారి రవిశంకర్ వివిధ మండలాల నుండి వచ్చిన విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త



ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమని మౌనికా రెడ్డి, సోదరి హరిత రెడ్డి తెలిపారు. మంగళవారం 6వవార్డు ఎర్రన్న కొట్టాలలో నిర్వహించిన బాబు షూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, చవ్వుల సూరి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కిట్టు, సుబ్బారెడ్డి, నారాయణ, ఓబులేస్, కుళాయప్ప, మస్తాన్, పట్నం మాబాష, శివ కుమార్, శ్రీధర్, దూదేకుల బాబాఖాన్, లక్ష్మి నారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు ఏఐటియుసి మద్దతు

మైదుకూరు డిసెంబరు 19, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి సంఘాల సమ్మెను తలపెట్టాయి అందులో భాగంగా మైదుకూరు పట్టణంలో 8వరోజు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జరుగుతున్న వంటా వార్పు కార్యక్రమానికి ఏఐటియుసి అనుబంధ సంఘాలైన ఎపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్, ఏపి ఆటో వర్కర్స్ యూనియన్ భవన నిర్మాన సంఘం, రైతు సంఘల నాయకులు మద్దతు ప్రకటించారు, ఈ సంధర్భంగా ఏఐటియూసీ. జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటియూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి శివరామ్‌లు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం కంటె వెయ్యి రూపా యలు ఏక్కువగా ఆంధ్రాలో అంగన్వాడీల వేతనాలు పెంచుతామని ఇచ్చిన వాగ్దా నాన్ని అమలు జరపక పోగా అంగన్వాడీల పట్ల ఎమ్మెల్యేలు మంత్రులు దుర్మార్గంగా మాట్లాడుతూ ఉంటే ముఖ్య మంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అన్యాయమని అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసెటటువంటి ప్రయత్నాలు ఆపి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు, లేని పక్షంలో రాబోవు రోజుల్లో సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గవ్వల వెంకటసుబ్బయ్య, గోల్లపల్లి వెంకట సుబ్బయ్య, ఏపి ఆటో వర్కర్స్ యూనియన్ నియోజక అధ్యక్ష కార్యద్శులు మాబూ హుషేన్ పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్

ఖాజీపేట డిసెంబర్ 18, ప్రభాతవార్త



టీడీపీ మైదుకూరు ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ"' కార్యక్రమంలో భాగంగా ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పుసల కొట్టాలు, రహమత్‌ఖాన్ పల్లె, అంబేద్కర్ సర్కిల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, రైతులు, ప్రజలను కలసి చంద్రబాబు ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని మహాశక్తి పథకం గురించి వివరించారు. కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు, నిరుద్యోగ భృతి 3 వేలు. మహిళలకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, మైనారిటీ కార్యదర్శి ఫరూక్ అహ్మద్, హరినాథ్ రెడ్డి, సారే నాయుడు, ఖదీరుల్లా, నాగశివారెడ్డి, దాసరి శ్రీనివాసులు, తుట్టే రాముయాదవ్, పత్తూరు ఉప సర్పంచ్ రమణ, తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళా

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఈనెల 20వ తేదిన బుధవారం ఉదయం పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాను ప్రొద్దుటూరు స్థానిక హెడ్ పోస్టాఫీస్ నందు నిర్వహిస్తున్నట్లు డివిజన్ తపాల సూపరింటెండెంట్ కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొనానరు. ఏదైనా ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారులు తదితరులు పాలసీ చేయడానికి అర్హులని వివరించారు. వివరాలకు దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌ను లేదా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సత్యనారాయణను 8498977463 సంప్రదించాలని తెలిపారు.

## అష్ఫాఖుల్లా ఖాన్‌కు నివాళి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అష్ఫాఖుల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్‌ల 96వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, మన ప్రజా సేవాసమితి అధ్యక్షుడు అయూబ్ ఖాన్, యంపీజే రాష్ట్ర అధ్యక్షుడు సలీంలు మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలపు తృణప్రాయంగా బావించి బ్రిటీష్ వలస పాలకులపై విప్లవించి అమరులైన యోధాగ్రేసులలో ఒకరు అష్ఫా ఖుల్లాఖాన్ అన్నారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించటం మహాధ్భాగ్యమని ప్రకటించిన అష్ఫాక్‌ను 1927 డిసెంబర్ 19న ఫైజాబాదు జైలులో ఉరితీశారు. నేడు దేశంలో బీజేపీ ప్రభు త్వం కులాలమధ్య, ప్రాంతాల మధ్య తినే తిండిమీద కట్టుకునే బట్టమీద ఆంక్షలు విధిస్తూ పరిపాలన సాగిస్తుంది. ఈ తరుణంలో కుల, మతాలకు అతీతం గా సోదరబావంతో వుండాలని దేశ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాలిక్, బాదుల్లా, బాష, మహమ్మద్, ప్రసాద్ మస్తాన్‌లు పాల్గొన్నారు.

## సిమెంటు లారీ బోల్తా, డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

మైదుకూరు డిశంబరు 19, ప్రభాతవార్త



మైదుకూరు సమీపంలో కడప కర్నూలుజాతీయ రహదారి బైపాస్ లో సోమవారం రాత్రి బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలయ్యాయి, నంద్యాల నుండి సిమెంటు లోడుతో తిరుపతి వెళ్తున్న లారి టైరు పగిలి ఏత్తు రోడ్డుపై నుండి సర్వీసు రోడ్డు లోకి పల్టీ కొట్టడంతో లారీ నుజ్జు నుజ్జు అయింది.

## అష్ఫాఖుల్లాఖాన్ త్యాగాలు మరువలేనివి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 19, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది యువ కిశోరాలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారు. వారిలో పండిత రామ్‌ప్రసాద్ బిస్మల్ అష్ఫాఖుల్లా ఖాన్ ప్రముఖులని వివిధ ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయనకు నివాళి అర్పించారు. ఆయన త్యాగాలను వివరించి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మగ్బుల్ బాషా, ఐయూ ఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలీషేర్, జనం కోసం జేకే యూత్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, సామాజిక కార్యకర్త జావీద్, యునైటెడ్ ముస్లిం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రఫీఖాన్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో రాయలసీమ మహిళా సంఘం జిల్లా నాయకులు తస్లీం కరీమూన్ ఖాసీం వలీ, జిల్లా నాయకులు జిలాన్ బాషా, జమీన్ మున్నా, ఆర్‌టటీయూ యూనియన్ నాయకులు శివారెడ్డి, పెంచలయ్య, ఓబులేసు, డీఎంకే పార్టీ జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ

కడప లీగల్, డిసెంబరు 19, ప్రభాతవార్త

నగరంలోని చిన్నచౌకులో గల ఏపీ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న సమయంలో వారికి అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు. పిల్లలు ఏఏ తరగతులను అభ్యసిస్తున్నారు, విద్యా, ఆరోగ్య విష యాలను తెలుసుకున్నారు. పిల్లలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకురావచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డ్రీం ఇండియా ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో

కడప వైద్యవిభాగం, డిసెంబరు 19, ప్రభాతవార్త



డ్రీం మీడియా ఆధ్వర్యంలో ఒకటి నుంచి పది సంవత్సరాల పిల్లలకు ఫ్యాషన్ షో నిర్వహించారు. కడప నగర శివార్లలోని తిరుపతి బైపాస్ రోడ్డు, వైఎస్ఆర్ కాలనీ సమీపంలో ఉన్న త్రినయం రిసార్ట్స్ లో ఆదివారం సాయంత్రం డ్రీం మీడియా నిర్వాహకులు సుజాత కార్తీక్ రాజేష్ ఫ్యాషన్ షో నిర్వహించారు. 2023 మోడల్ వెంకట్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనంతరం నిర్వాహ కులు మాట్లాడుతూ నగరంలో ఇటువంటి ఈవెంట్స్ ఎక్కడా జరగలేదని, మొదటిసారిగా ఈ ఈవెంట్ చేశామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందజేశారు. ఆరు నుంచి 10సంవత్స రాల పిల్లలకు బహుమతులు ఇచ్చామన్నారు. ఫ్యాషన్ షోలో పాల్గొన్నపిల్లలందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు తెలిపారు.

## పదవీవిరమణ పొందిన నిర్వాసితుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త



ఏపీఎండీసీ సంస్థ మంగంపేటలో పదవీ విరమణ పొందిన నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని ఆ కుటుంబ ఉద్యోగంతో ఉపాధి అవకాశం కలిగి ఉంటుందని ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఓ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ భవన స్టడీ సర్కిల్ సెంటర్ పనులు పూర్తి చేయాలి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 19, ప్రభాతవార్త

కడప రిమ్స్ వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం వద్ద గల బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం స్టడీ సర్కిల్ సెంట ర్ 10సంవత్సరాలుగా నిర్వీర్యం అయిందని తక్షణమే నిధులు మం జూరు చేసి త్వరితగతిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ, సీనియర్ దళిత నాయకులు జేవీ రమణ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు బీసీ గంగులు, టీడీపీ నగర మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్‌తో కలిసి జిల్లా కలెక్టరు విజయరామరాజుకు వినతిపత్రం ద్వారా తెలిపారు. కలెక్టరు జనవరి నెల 18వ తేదీ లోపు నిధులు మంజూరు చేసి ఎన్ని కల కన్నా ముందే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ నెల 23న సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని తెలిపాంన్నారు. కార్య క్రమంలో కుమ్మర శాలివాహన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులుగా ప్రకటించి రాయితీలు కల్పించాలి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 19, ప్రభాతవార్త



అసంఘటిత కార్మికులుగా మమ్మల్ని ప్రకటించి రాయితీలు కల్పించాలని న్యూ సమాఖ్య మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వాసగిరి పట్టాభిరామయ్య అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో వారు రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 3 లక్షల మంది మ్యారేజ్ మీడియేటర్లు ఉన్నారని వారికి ఎన్నో సమస్యలున్నాయని తెలిపారు. మ్యారేజ్ మీడియేటర్లకు చట్టపరంఅ రక్షణ కల్పించాలని, చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు వైసీపీ నుంచి దాసరి శివ ప్రసాద్, సీపీఎం నారాయణరెడ్డి, సీపీఐ చంద్ర, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సాయినాథ్‌శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని అనంతరం ఎన్నుకున్నారు. అధ్యక్షులు కడప జిల్లా అధ్యక్షులుగా బాబును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అనంతపురం నుంచి సూరిబాబు, రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## రాయల్‌బాబుకు సన్మానం

కడప కార్పొరేషన్, డిసెంబరు 19, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వైఎస్ఆర్ కడప జిల్లా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడురాయల్ బాబు నియామ కం పట్ల వైసీపీ సీనియర్ నాయకులు, వైఎస్ జగన్ యువసేన వ్యవ స్థాపక అధ్యక్షులు మలిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కడపలో ఆయన కార్యా లయంలో వైసీపీ సీనియర్ నాయకులు, వైఎస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయల్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మెడలో పూలమాలలు వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దూదేకుల కులస్థుల అభివృద్ధి కోసం వైఎస్ఆర్ జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా దూదేకుల కులస్థుల కోసం పాటు పడుతున్న రాయల్ బాబును గుర్తించి ప్రియతమ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి కడప ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా రాయల్ బాబును గుర్తించి పదవిని ఇవ్వడం సంతోషకరమని రాయల్ బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుకుంటూ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం అభినందనీయం

దువ్వూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త



మండల కేంద్రమైన దువ్వూరులో మూడు సంవత్సరాలుగా ప్రతి మంగళ వారం 150 మంది సాధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమని వక్తలు పేర్కొన్నారు. దువ్వూరులోని బస్టాండులో అన్నదాన కార్యక్రమం నిర్వహించే కూరగాయల రామున్ని పలువురు అభినందించారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాదువులకు దుప్పట్లు, బట్టలు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం మధ్యాహ్నం భిక్షాటన చేసే వారికి ఒక్క పూట కడుపు నింపడం ఎంతో సంతోషదాయకమని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయులకు దుప్పట్లు, ప్లేట్లు, బాక్సులు అందిస్తున్నారని తెలిపారు. రాముడి కుటుంబం చిన్న వ్యాపారం చేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భం గా సాధవులుకు అన్నదాన కార్యక్రమంతో పాటు దుస్తులను అంద జేశారు. కార్యక్రమంలో పోరుమామిళ్లకు చెందిన పుత్తా రవిప్రకాష్‌రెడ్డి, తోటా సురేష్, మహబూబ్ బాషా, జగదీశ్వర్ స్వామి పాల్గొన్నారు.

## నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలి

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త



నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణం చెక్‌పోస్టు చిత్తూరు రహదారి మార్గంలో నూతనంగా ఏర్పాటైన డా.అగర్వాల్ ఐ క్లినిక్ 169వ శాఖను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, మత గురువు సర్దాజీ షర్బుద్దీన్‌లతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటిని జాగ్రత్తఆ రక్షించుకోవాలని చిన్న సమస్య వచ్చినా తక్షణమే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. జిల్లా కేంద్రంలో డా.అగర్వాల్ ఐ కేర్ సంస్థ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అగర్వాల్ ఐకేర్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ గణేష్ సుబ్రమణ్యం మాట్లాడుతూ సంపూర్ణ కంటి సంరక్షణ ను అగర్వాల్ ఐ కేర్ సంస్థ నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు డిసెంబరు, జనవరిలో డాక్టర్ కన్సల్టేషన్ ఫీజును ఉచితం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డా.గోపికృష్ణ, లయన్ తులసీశ్వర్‌రెడ్డి, ఫయాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, రోటరీ క్లబ్ కూనా కృష్ణదేవరాయలు, అష్రఫ్, సెల్‌పాయింట్ అధినేత మస్తాన్, డా.అగర్వాల్ ఐకేర్ సెంటరును మేనేజరులు శివ, దొరై, సిబ్బంది, బుల్లి బాబు, ప్రకాష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

రాయచోటి రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త



ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీ వర్కర్ల బాధలు పట్టడం లేదని వారి ఆకలి కేకలు వినిపించడం లేదని వారి న్యామైన డిమాండ్లను పరిష్కరించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఐసీడీఎస్ ప్రాజెక్ట లీడర్లు సుజాత, సంధ్య, రామతులసమ్మ హెచ్చరించారు. శాంతియుతంగా అంగన్‌వాడీ వర్కర్లు నిరసన కార్యక్రమం చేపడుతుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సి న ప్రభుత్వం వీరి ఉద్యోగాలు తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటివనే ధోరణితో న్యాయ మైన డిమాండ్ల పరిష్కారంలో జాప్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, యూనియన్ లీడలర్లు లోకేశ్వరి, రజనీ, అనురాధ కార్యకర్తలు, ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్యం స్వామి కల్యాణం, గ్రామోత్సవం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 19, ప్రభాతవార్త



కడప నగరం మహవీర్ సర్కిల్ వద్ద వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం సుబ్రమణ్యం స్వామి గ్రామోత్సవం డప్పు వాయిద్యాలతో కన్నుల పండు వగా జరిగింది. 108 లీటర్ల ఆవుపాలతో తేనేతో అభిషేకాన్ని స్వామికి అర్చకులు నాగుల సందీప్ శర్మ నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవిరెడ్డి పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణం తిలకించారు. అనంతరం స్వామి వారి అక్షింతలు, కంకణాలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు ఇవ్వడం జరిగింది.

## విజయవంతంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

### మాజీ ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు, డిసెంబరు 19 ప్రభాతవార్త :



కొద్దిరోజులుగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర బద్వేలు నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోందని బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే జయరాములు అన్నారు. తిమ్మారెడ్డిపల్లె, టేకూరుపేట గ్రామాలలో సంకల్ప యాత్ర నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపిందని వారు అన్నారు. ఈ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని ప్రజలకు వివరిస్తూ పథకాలు అందని వారికి అందేలా చేయడం జరుగుతుందన్నారు. కొద్దిరోజులుగా అధికారులు, ప్రజలతో యాత్ర విజయవంతంగా సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ పందరీ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగుల కొట్టడం సిగ్గుచేటు

పోరుమామిళ్ల, డిసెంబరు 19 ప్రభాతవార్త :



అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగుల గొట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మనోహర్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని 8 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సెంటర్లు మూసేసి రోడ్డుపైకి వచ్చి జీతాల కోసం సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. జీతాలు పెంచని పక్షంలో పెద్ద ఎత్తున జగన్‌మోహన్‌రెడ్డికి ఓటుద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యురాలు ఓబుళాపురం విజయమ్మ, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి మేరి, వినోదా, దస్తగిరమ్మ, రేణుక, విజయమ్మ, జ్యోతమ్మ పాల్గొన్నారు.

## పోరాటాలకు సిద్ధం కావాలి

పోరుమామిళ్ల, డిసెంబరు 19 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు మరిన్ని పోరాటా లకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణం లోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యంచేసి కార్పొరేట్ విద్యావ్యవస్థను పెంచి పోషిస్తుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానంతో గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న పేద విద్యార్థులు విద్యకు దూరమై విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. అందరికి ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సునీల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, నాయక్, వినయ్, సహాయ కార్యదర్శులు రవి, జిల్లా కమిటి సభ్యులు వినయ్, అజయ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

రాయచోటి, డిసెంబర్19, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా యందలి వివిధ ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు 20 అంగన్వాడీ సహాయకులు43 మరియు మినీ అంగన్వాడీ కార్యకర్తలు 11 పోస్టుల భర్తీ కొరకు ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం నియామక ప్రక్రియ నిర్వహించబడునని ఈ పోస్టుల ఖాళీల వివరములు మరియు అర్హత ప్రామానికములు, నిర్ణీత దరఖాస్తును అవసరమగు దృవీకరణ పత్రముల నకలుతో సంబంధిత శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి కార్యాలయములో 23.12.2023 వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ఇచ్చి తగు రశీదును పొందవలెనని ఐసిడియస్ ప్రాజెక్టు వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎటువంటి కారణము లేకనే రద్దు పరు చుట గానీ , వాయిదా వేయుటకు గానీ జిల్లా కలెక్టర్ అధ్యక్షులు, జిల్లా స్థాయి ఎంపిక కమిటీ, అన్నమయ్య జిల్లా వారికి అధికారం ఉందని పేర్కొన్నారు.

## 350 కేజీల నల్లబెల్లం స్వాధీనం

పీలేరు, డిసెంబరు 19 ప్రభాతవార్త



జిల్లా ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ రాజకమల్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ శ్రీనివాసులు సమక్షంలో పీలేరు ఎస్ఈబీ స్టేషన్ కేసులో సీజ్ చేయబడిన 350 కేజీల నల్ల బెల్లం, రెండు కేసులలో సీజ్‌చేయబడిన 30 లీటర్ల సారాయిని పీలేరులోని ఆరుబయట ప్రాంతంలో నశింప చేశామన్నారు. మొత్తం విలువ సుమారు రూ. 13500లు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఎస్ఈబీ ఏఈఎస్ రవి, పీలేరు ఇన్‌చార్జి ఎస్‌హెచ్ఓ ట్రైనింగ్ ఏఈఎస్ వి.వినోద్‌కుమార్ నాయక్, సీఐ గురు ప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయము
దిన్నెపాడు (గ్రా), లక్కిరెడ్డిపల్లె (మం), అన్నమయ్య జిల్లా
e-Procurement Tender
NIT No.COE/1295/2022-6 Dt: 12.12.2022
దేవాలయము నందు ప్రాకారము నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి
Cell: 8247431840

## మర్రికుంటపల్లెలో వీధిలైట్లు ఏర్పాటు

కలికిరి, డిసెంబరు 19, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని వీరవాండ్లపల్లె గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ఎంపీటీసీ చిరంజీవమ్మల ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి కొన్ని వీధిలైట్లు మరమ్మతుకు గురికావడంతో వాటిని మరమ్మతు చేయించి వాటి స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, టీడీపీ యువ నాయకుడు రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు

కలికిరి, డిసెంబరు 19, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె యూపీ స్కూల్లో మంగళవారం మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప పర్యవేక్షణలో విద్యార్థులకు వైద్య సిబ్బంది రక్తపరీక్షలు నిర్వహించారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి ఇటీవల మేడికుర్తి వైద్యాధికారిణి కోరారు. దీంతో మంగళవారం విద్యార్థులకు వైద్యసిబ్బంది రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి వారి రక్త నిర్ధారణ గ్రూపును ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఇందిరాదేవి, సూపర్‌వైజర్ హేమలత, ఎంఎల్‌హెచ్‌పీ షాహీదా, ఏఎన్ఎం రమాదేవి ఆశా కార్యకర్తలు సుమలత, మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ మిత్రల సమస్యలను పరిష్కారం చేయండి

తంబళ్లపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:



మారుమూల గ్రామాల్లోని మహిళా సంఘాల అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడుతూ సేవ చేస్తున్న సంఘ మిత్రులు (వీఓఏ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో సంఘ మిత్రల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ విధులు తమకు అప్పగించరాదని కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని 10లక్షల గ్రూపు ఇన్సూరెన్స్, వీవోల మెడ్డి ఆపాలని తప్పకుండా వీవోల మిర్చితో నష్టపోయిన వీవోఏలకు నష్ట పరిహారం చెల్లింపుతో పాటు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఎం గంగాధర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు సోమశేఖర్, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల వంటా వార్పు

తంబళ్లపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట తమ సమస్యల సాధనకై అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన సమ్మె 8వ రోజుకు చేరుకుంది. మంగళవారం ఉదయం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ వారం రోజులుగా అంగన్‌వాడీలు తమ నిరవధిక సమ్మెను చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి పరిష్కరించాలని లేదంటే ఈ నిరసన సమ్మె ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## 26లోపు ఓటర్ల జాబితా సరి చూడండి

– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘువేంద్ర

తంబళ్లపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని బీఎల్ఓలు ఈనెల 26 లోపు ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సరిచేసుకొని ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులతో కలిసి బీఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఓటర్లతో సంప్రదించి నమోదులో గల లోపాలను గుర్తించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలన్నారు. నూతన ఓటర్ల నమోదులో చొరవ చూపి ఎలాంటి అవకతవకలు లేని ఓటరు జాబితా చేయాల్సి ఉందన్నారు. ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు కిశోర్, దినకర్, మండలంలోని బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులకు వవిజయ సోపానాలు

– ఎంపీపీ లక్ష్మీనరసమ్మ

బి.కొత్తకోట, డిసెంబరు 19, ప్రభాతవార్త:



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు ద్వారా విజ్ఞానం పెంపొంది వారి భవిష్యత్తుకు విజయ సోపానాలుగా మిగులుతాయని ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర తెలిపారు. మంగళవారం బి.కొత్తకోట మండలం బడికాయపల్లి హైస్కూల్లో జరిగిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటి చెప్పారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను జడ్పీటీసీతో పాటు ఎంపీపీ లక్ష్మీ నరసమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లోని మేధాశక్తి ప్రభావితమై భవిష్యత్తులో వారి అభివృద్ధితో పాటు సమాజానికి తద్వారా దేశానికి ఉపయోగకరమని కొనియాడారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండలంలోని అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని సుమారు 40 రకాల సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సైన్స్‌తో పాటు గణితానికి సంబంధించిన పలు రకాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రెడ్డిశేఖర్, భీమేశ్వర ఆచారి, హెడ్మాస్టర్ మోహన్, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

కేవి.పల్లె, డిసెంబరు 19 ప్రభాతవార్త:

మండలంలోని మఠంపల్లె గ్రామ పంచాయతీ కలికిరివాండ్లపల్లెలో నివాసముంటున్న ఎస్టీ గిరిజనులకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కాగృహాలు మంజూరు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారుల తీరుకు నిరసనగా బుధవారం తహశీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ధర్నా కార్యక్రమం జరుగుతుంది. పార్టీ ప్రజా సంఘాల నాయకులు సమయానికి హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో విశ్వనాథనాయక్, నరసింహులు, సాంబశివ, అమతతేజ హాజరవుతారన్నారు. కావున ఎస్టీ గిరిజనులు అందరూ పాల్గొనాలని కోరారు.

## లోకేష్ యువగళం సభలో జయచంద్రారెడ్డి చరిష్మా

బి.కొత్తకోట, డిసెంబరు 19, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ బుధవారం విశాఖ జిల్లా పోలుపల్లె వద్ద కనీ వినీ ఎరుగని రీతిలో చేయడానికి పార్టీ శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. లోకేష్ యువగళం సభ నిర్వహణలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్రారెడ్డి సభ విజయవంతానికి పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను తనదైన శైలిలో విశేష కృషి చేసి తన చరిష్మా నిలుపుకున్నాడు. రెండు రోజులుగా జయచంద్రారెడ్డి తన అనుచర వర్గంతో విశాఖ జిల్లా పోలుపల్లిలో మకాం వేసి లోకేష్ యువ గళం ముగింపు సభకు వచ్చే లక్షలాది మంది కార్యకర్తల సౌకర్యార్థం ఏర్పాట్లలో తలమునకలైనారు. మరో వైపు యువగళం బహిరంగ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున జనసమీకరణకు ఆరు మండలాల నుంచి తరలించడానికి తన అనుచర వర్గానికి పురమాయించినట్లు తెలిసింది. తెదేపా తన భుజస్కంధాలపై ఉంచిన యువగళం ముగింపు సభ విజయవంతం చేయడానికి జయచంద్రారెడ్డి తన శాయశక్తులా కృషి చేయడం హర్షనీయం.

## ఆడబిడ్డ అని అలుసు చేయకండి

బాల్యవివాహాలను నిర్మూలించండి : సిడిపివో

పెద్దమండ్యం డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆడబిడ్డలను అలుసుగా చూడకుండా ప్రేమగాఆదరించి మంచి భవిషత్తునుఅందించాల్సిన తల్లి దండ్రులదేనని సిడిపివోనాగవేణి అన్నారు. సమాజంలో స్త్రీని చిన్న చూపు చూడకుండా అన్నికార్యక్రమాల్లో రాణించి సభ్యసమాజం గర్వపడేలా చేయాల్సి నబాధ్యతమనందరిదని అన్నారు.ఎంపిడివో శ్రీధర్‌మాట్లాడుతూ బాల్యవివాహాలనుఅరికట్టి 18సంవత్సరాలు నిండినతరువాతే వివాహాలకు అనుమతించాలనికోరారు.పాఠశాలకువెళ్లేదశలో పిల్లలను పనులకుప్రోత్సహించకుండా చదివించాలనిప్రిన్సిపాల్ ఆంజనేయులునాయక్ అన్నారు.బాల్యవివాహాలవల్ల తల్లిబిడ్డకుఆరోగ్యరీత్యా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని దానివల్ల తల్లిదండ్రులు ఇబ్బందుపడాల్సివస్తుందని ఎంఈవోరామక్రిష్నా న్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు,మహిళాపోలీసులు పోడ్‌సమస్థ ప్రతినిధులు నరశింహులు ఐసిడిఎస్‌సూపర్‌వైజర్‌లు కళా,నౌజియాలు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనలు

సమస్యలు పరిష్కరించాలంటూ నాయకులు డిమాండ్

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద వంటా వార్పులతో అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న నిరసనలు తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీకార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ గత వారం రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు బహిష్కరించి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలుకొట్టి చట్టవిరుద్ధమైన పనులకు ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు గౌరి, అరుణశ్రీ, సులోచన, స్వరూప, ప్రమీల, సరస్వతి, ఉమాదేవి, రెడ్డప్ప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కష్టపడితే సముచిత స్థానం

నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిసాహెబ్

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే సముచిత స్థానం ఉంటుందని మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిసాహెబ్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డిసాబ్ ఆధ్వర్యంలో నూతనంగా పదవులు చేపట్టిన వారికి ఘనంగా సన్మానించారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఉపాధ్యక్షురాలిగా నియామకమైన మీనాకుమారి, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటరమణ, కార్యదర్శిగా ఎల్.చలపతిలను నియమించడం జరిగిందన్నారు. వీరికి పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, ముభారక్‌ఖాన్, నాయకులు డాక్టర్ఎస్‌కె.బాషా, మహబూబ్‌ఫీర్, మహమ్మద్‌అలీ, పాలేటి, సోమశేఖర్, శరత్‌కుమార్‌రెడ్డి, రిజ్వానా, ప్రమీల, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలి

జనసేన నాయకులు రామాంజనేయులు

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామరామాంజనేయులు తెలిపారు. మంగళవారం నీరుగట్టువారిపల్లెలోని రాజానగర్, చిన్నప్ప నగర్ ప్రాంతాల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలు నేచే పట్టుచీరలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలతో రేషాన్ని సరఫరా చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. నూతన టెక్నాలజీ విధానంతో ఫవర్‌లూమ్స్ ఏర్పాటుకు సబ్సిడీ మంజూరు చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపిని ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు ధరణి రాయల్, శంకర్, చంద్రశేఖర్, శివ, గణేష్, శ్రీనివాసులు, హేమంత్, యాసిన్, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారపుసంతలో మౌళిక వసతులు కల్పించాలి

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



వారపుసంతలో రైతులకు, వ్యాపారస్తులకు మౌళిక వసతులు కల్పించాలని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి కోరారు. మంగళవారం వారపు సంతలో జనసేన పార్టీ జనంకోసం జనసేన పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారపుసంతలో రైతులు, వ్యాపారస్తులు, కొనుగోలుదారులకు కరపత్రాల ద్వారా గ్లాసుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి, జనసేన ఉమ్మడిగా పోటీ చేసే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. అధికారంలోకి రాగానే వారపుసంతలో మౌళిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.కార్యక్రమంలో జంగాల శివరామ్‌రాయల్, అడపా సురేంద్ర, జగదీష్, గ్రానైట్‌బాబు, గౌతం, రాజారెడ్డి పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులు కోసం పాదయాత్ర కాలినడకన తిరుమలకు



రామసముద్రం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని వేంకటేశ్వరస్వామి భక్తులను తిరుమలకు పాదయాత్ర నడింపల్లె పంచాయితీ ఆర్ కమతంపల్లె, జంగాలపల్లె తిరుమలరెడ్డిపల్లె, గుంతలపేట, కర్నాటక భక్తులు తిరుమలకు పాదయాత్రకు బదయలుదేరారు. నడింపల్లె సర్పంచ్ ఆదినారాయణ సాఫ్ట్‌వేర్ రామచంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వేంకటేశ్వర స్వామిని నడుచుకొంటూ వెళ్ళి దేవదేవుడుని దర్శించుకోవడం ఆనవాయితీ అని అన్నారు. దనుర్మాసంలో పవిత్రంగా పాదయాత్ర రోడ్డు మార్గంగా వేలాది మంది స్థానికులతో కలసి నడిచిపోవడం స్వామి అనుగ్రహమేనని విశ్వాసం వెలిబుచ్చారు. అలాగే కర్నాటక భక్తుల గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో 20వేల మంది భక్తులు పాదయాత్రగా వెళ్ళారు.కన్నడ వారు మాట్లాడుతూ మేడు గత పదిసంవత్సరాలుగా రామసముద్రం మీదుగా తిరుమలకు బయలుదేరుతామని చెప్పారు. మేము కోరుకొన్న కోరికలు తీర్చే కలియుగ వైకుంఠ శ్రీనివాసుడు గోవిందా గోవిందా అంటూ తిరుమలకు పాదయాత్ర కొనసాగించిన భక్తులు, సర్పంచ్ ఆదినారాన, సాఫ్ట్‌వేర్ రామచంద్ర, ఎంపిటిసి రెడ్డప్ప, శంకర్, నరసింహులు, రవి, మంజు, సురేష్, నారాయణ స్వామి, శీనప్ప, మంజునాథ్, వెంకటేష్, తిమ్మప్ప, పాపన్న, భక్తులు వెళ్ళారు.

## ప్రేయసి మోసం చేసిందని పెట్రోల్‌పోసుకొన్న ప్రియుడు

ప్రాణాపాయ స్థితికి చేరుకొన్న బాధితుడు

ములకలచెరువు, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ప్రేయసి మోసం చేసిందని ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన ములకలచెరువులో మండలంలో మంగళవారం జరిగింది. బాధితుని కుటుంబీకులు, ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని చౌడసముద్రం పంచాయితీ, చెట్లవారిపల్లెకు చెందిన శీనప్ప కుమారుడు సోమశేఖర్ అలియాస్ సోము (24) ఓ అమ్మాయిని ప్రేమించాడు. పెళ్ళికి ఆమె నిరాకరించి మరో యువకుని మాయలో పడింది. ఈ విషయం తెలుసుకొన్న సోమశేఖర్ తీవ్ర మనస్థాపంతో మనోవేదనకు గురయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంటిలోని పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు పెట్టుకొన్నాడు. ఇది గమనించిన కుటుంబీకులు బాధితున్ని చికిత్స కోసం వెంటనే 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్సలు పొందుతూ మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాలట్రక్కు ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం

ములకలచెరువు, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ములకలచెరువు మండలం వేపూరికోట సమీపంలోని చీకుచెట్టుపల్లె వద్ద పాల ట్రక్కు ఢీ కొని స్కూటర్ దుర్మరణం చెందిన విషాదకర సంఘటన జరిగింది. తంబళ్ళపల్లె మండలం అన్నగారనిపల్లె పంచాయితీ, పాలెం చింతలరేవుపల్లెకు చెందిన రమణప్ప కుమారుడు గంగాద్రి (24) ద్విచక్రవాహనంపై సొంతపనులపై వేపూరికోటకు వెళ్ళి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో పాలట్రక్కు గంగాద్రి ప్రయాణిస్తున్న స్కూటర్‌ను ఢీ కొంది. దీంతో స్థానికులు సమాచారం పోలీసులకు తెలపడంతో ఎస్ఐ గాయత్రి సంఘటనా స్థలానికిచేరుకొని క్షతగాత్రున్ని చికిత్సల నిమిత్తం 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందాదు. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గంగాద్రి మృతితో చింతలరేవుపల్లెలో విషాదం అలువుకొంది.

## నవశకం సభను విజయవంతం చేయండి

నారాలోకేష్ పౌండేషన్ అధ్యక్షులు లతీఫ్

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



నవశంక సభను విజయవంతం చేయాలని అన్నమయ్యజిల్లా నారాలోకేష్ పౌండేషన్ అధ్యక్షులు షేక్ లతీఫ్ మంగళవారం పిలుపునిచ్చారు. నారాలోకేష్ 226రోజులుపాటు 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి పాదయాత్ర ముగింపు సభకు నలుమూలల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని లతీఫ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలికి యువతరం నవశకానికి నాంది పలికే ఈ సభ రాష్ట్ర భవిష్యత్తుకు నాంది కానున్నట్లు తెలిపారు. కావున ప్రతి టిడిపి కార్యకర్తలు, అభిమానులు నవశకం సభకు తరలి రావాలని కోరారు.

## ఇస్రో రోబోటిక్స్ చాలెంజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



ఇస్రో రోబోటెక్స్ చాలెంజ్ పోటీల్లో మిట్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. 2024లో రోబోటిక్స్ కింగ్స్ పేరుతో ఈ చాలెంజ్‌లో చంద్రయాన్-4కు కావాల్సిన విక్రమ్ ల్యాండర్ నమూనాలను కనుగొనుటకు నూతన టెక్నాలజీని బిటెక్ మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న విశ్వనాథ్, చైతన్య, వినయ్, వెన్నలా, వైష్ణవి, బిందుశ్రీ, స్వాతి, జయశ్రీ, వెంకట మురళీధర్‌రెడ్డి, సనత్‌కుమార్‌లకు అవకాశం లభించిందిని ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనగా 50టీమ్‌లను ఇస్రో ఎంపిక చేయగా అందులో మిట్స్ కళాశాల జట్టు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌లు అభినందించారు.

## పీలేరు పట్టణ అభివద్ధి పై మంత్రికి వినతి

పీలేరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:



పీలేరు పట్టణంలో ఉన్న పలు అభివద్ధి కార్యక్రమాలపై వినతిపత్రాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జిల్లా పంచాయతీ అభివద్ధి సలహామండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బషా చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా హబీబ్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి వైసీపీ అభివద్ధి కార్యక్రమాలపై దష్టిసారించాలని, పలు అభివద్ధి కార్యక్రమాలపై ఇప్పటికే విసతంగా ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా పీలేరు పట్టణంలో ప్రజా సౌకర్యాల కోసం అండర్‌బ్రిడ్జి నిర్మిస్తున్నామని, అదేవిధంగా పలురకాల అభివద్ధి కార్యక్రమాల స్థితిగతులు మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోకితీసుకెళ్లాలని కార్యకర్తలలో అందరికితో కలసి ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి కాకులారం భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, వార్డుమెంబరు అబీద్, నాయకులు జిలానీ, హరిప్రసాద్‌రెడ్డి, జెట్టిమణి, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో వేంపల్లె గ్రామ పంచాయతీ

వేంపల్లె, డిసెంబర్ 19, ప్రభాతవార్త ః



ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లె గ్రామ పంచాయతీలో రెగ్యులర్ బిల్ కలెక్టర్లు లేకుండా తాత్కాలిక సిబ్బందితో ఇంటి పన్నులు వసూలు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటి పన్నులు వేయాలన్నా, కుళాయి కనెక్షను తీసుకోవాలంటే వారు ఎంత చెబితే అంత ఇవ్వాల్సిందేనని అన్నారు.గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 90శాతం నిధులు 14, 15 ఆర్థిక సంఘం ద్వారా కేటాయిస్తోంటే ఆ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని గ్రామ పంచాయతీపై దృష్టి పెట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, దొంతు సుమన్, మహేష్, చరణ్, గంగయ్య పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీగా పల్లపు వెంకటేష్

రాజంపేట,డిసెంబర్ 19,ప్రభాతవార్త:



వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్రిస్టియన్,మైనార్టీ సెల్ కమిటీ అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రటరీ గా పల్లపు వెంకటేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని,క్రిస్టియన్ మైనార్టీ లకు తమ కృషి చేస్తానన్నారు.దీనిని నియమించేందుకు.ఎమ్మెల్యేతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డిలు తనకు పదవి వచ్చేందుకు సహకరించారన్నారు.వీరు నాపై ఉంచి నియామకానికి కృషి చేసినందుకు,తాను వారికి జీవితాంతం రుణపడి ఉంటానని,నాయకులుకు ఈ సందర్భంగా వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

అంగన్‌వాడీ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా.. అంగన్‌వాడీల భిక్షాటన

పీలేరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:



అంగన్‌వాడీలకు సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే అనివార్యంగా సమ్మె చేసే పరిస్థితి వచ్చిందని సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉదతం అంగన్‌వాడీలు చేపడుతారని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు తెలిపారు. మంగళవారం 8వ రోజు అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా అంగన్‌వాడీలు సంతలో వేతనాలు పెంచడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని సాకుతో తప్పుకుంటుందని నిరసిస్తూ మంగళవారం సంతలో అంగన్‌వాడీలు భిక్షాటన చేపట్టారు. ఈసందర్భంగా పీఎల్ నరసింహులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యిరూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన హామీ అమలుచేయమంటే కోపం వస్తున్నదన్నారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో అంగన్‌వాడీలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే అంగన్‌వడీల సెంటర్లపై దాడులు చేయించడం సబబు కాదన్నారు. అంగన్‌వాడీల సమస్యలు సీఎంకి పట్టడం లేదన్నారు. వారం రోజులుగా రాష్ట్రంలో సమ్మె జరుగుతుంటే స్పందన లేదన్నారు. నిధులు లేవని చెప్పి తప్పించుకుపోవడం సరికాదన్నారు. హామీలు నెరవేర్చకుంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌నాయక్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, సీపీఐ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, అంగన్ వాడీలు పాల్గొన్నారు.

## విజయవంతమైన మండల స్థాయి సైన్సుఫెయిర్

కేవి.పల్లె, డిసెంబరు 19 ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్సుఫెయిర్‌ను మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల నుంచి మండల స్థాయి సైన్సుఫెయిర్‌కు విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధరకాల ప్రదర్శనలు తీసుకువచ్చి ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ-2 , హెడ్మాస్టర్లు-3 సమన్వయంతో నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక వ్యక్తిగత ప్రాజెక్టను ఒక గ్రూపు ప్రాజెక్టను , ఒక టీచర్ ప్రాజెక్టను మొత్తం మూడు అత్యుత్తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో జిల్లా స్థాయికి ఎంపిక చేశామన్నారు.

## జనసేనతోనే రాష్ట్రాభివృద్ధి

జనసేన పార్టీ నాయకుడు మలిసెట్టి వెంకట్రమణ

రాయచోటి,డిసెంబర్19, ప్రభాత వార్త :



జనసేక అధ్యక్షుటు పవన్ కళ్యాన్ ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జి మలిసెట్టి వెంకట్రమణ పేర్కొన్నారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంటా మంగళవారం వీరబల్లి మండల పరిధిలో ఒదివీడు గ్రామాలలో తాటిగుంటపల్లె, సానీపాయ, కుమ్మరపల్లె, గ్రామాలలో పర్యటించి ప్రతి ఇంటికి తిరిగి జనసేన పార్టీ రూపొందించిన సిద్ధాంతాల కరపత్రాలను పంచుతూ అందరికీ వివరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ ను ముఖ్యమంత్రి చేయాలన్ని దృడ సంకల్పంతో ప్రజలు ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమము 131వ రోజుకు చేరుకుందన్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకట్రమణ మాట్లాడుతూ మండలంలో టిడిపి జనసేన కు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు విసుగెత్తి పోయారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నే కాదు భారత దేశంలో కాదు ఆయన ఒక గూండా అని ఏ కంపెనీకి కూడా ముందుకు రానీయట్లేదు అని తెలిపారు. అమరరాజ కంపెనీలో కనీసం 10వేల మంది జీవనం సాగించేవారని ఈయన దెబ్బకు ఆ కంపెనీ వేరే రాష్ట్రం పారిపోయిందని తెలిపారు. అంగన్వాడీలకు న్యాయం చేయలేని జగన్ సామాన్య ప్రజలకు ఎలా న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. 10లక్షల కోట్లు అప్పు చేసి ప్రతి మనిషి పైన మూడున్నర లక్షల భారం మోపాడని తెలిపారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ఒక నియంతగా ప్రవర్తిస్తూ వ్యవస్థను నాశనం చేస్తూ ప్రభుత్వ వ్యవస్థలు అనేటివి ఉండకూడదు, ఒక వైకాపా వ్యవస్థ ఉండాలనే విధంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరిగారి జయరాం జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ కన్వీనర్‌గా కాలనీ చిన్న(మునీంద్ర)

పీలేరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:

వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ మండల కన్వీనర్‌గా కాలనీ చిన్న నియమితులైయ్యారు. గత పదళ్లుగా కాలనీ చిన్న వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలలో పాల్గొని వైసీపీ అభివద్ధికి కషిచేస్తున్నారు. గత ఏడాది నుంచి ఎస్టీసెల్ మండల కన్వీనర్‌గా ఉన్న కాలనీ చిన్నను రెండోసారి అదే పదవి అప్పగించారు.

## పెన్షనర్లకు ఘన సన్మానం

**బద్వేలు, డిసెంబరు 19 ప్రభాతవార్త :**



నేటి సమాజానికి వృద్దులు, విశ్రాంత ఉద్యోగులు వారి అనుభవాలు ఎంతో మార్గదర్శకాలని బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి ఆకుల వెంకటరమణ, అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్‌రెడ్డిలు అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవ సందర్భంగా ఎన్‌జీవో హోంలో అనేకమంది పెన్షనర్లకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లందరూ ఆనందంగా ఐకమత్యంగా జీవిస్తూ వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ ఉండాలని పెద్దలకు తెలిపారు. పెన్షనర్ల సంఘానికి తమ సంపూర్ణ మద్దతు సహాకారం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావులు పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, సంఘం ప్రతినిధులు బ్రహ్మయ్య, గంగన్న, పుల్లం రాజు, లక్ష్మిరెడ్డి, రామసుబ్బారెడ్డి, పిచ్చయ్యలు పాల్గొనగా బద్వేలు తహాశీల్దారు మదుసూధనరెడ్డి, ఎంపీడీవో సూర్జహాన్ తదితరులు పాల్గొని పెన్షనర్లకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, యల్లారెడ్డి , కోశాధికారి నాగేష్, ఎన్‌జీవో అసోషియేషన్ కార్యదర్శి శివరామిరెడ్డి పాల్గొని పెన్షనర్లలను అభినందించారు. అనంతరం హనుమంతరావు, ఆశీర్వాదం, మానుగుంట బలరామయ్య, ఆదిలక్షుమ్మ, ఎల్లమ్మలను సత్కారించారు.

## నిధులువస్తున్నా మున్సిపాలిటీలో అభివృద్ధిశూన్యం

**జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసివి రమేష్**

**బద్వేలు, డిసెంబరు 19 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీకి అనేక రూపాలలో నిధులు వస్తున్నప్పటికీ అభివృద్ది అటకెక్కిందని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసివి రమేష్ అన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీకి కేంద్రం నుంచి, రాష్ట్ర నుంచి ప్రత్యేక నిధులు వచ్చినప్పటికీ అభివృద్ది మాత్రం ఎక్కడే గాని కనపడడం లేదన్నారు. మున్సిపాలిటీకి వస్తున్న ప్రత్యేక నిధులు ఇంటి , కుళాయి పన్నుల రూపంలో కోట్ల రూపాయలు వచ్చినా ఎలాంటి ఫలితం లేకుండా పోతోందన్నారు. సరైన రోడ్లులేవు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, సరైన శానిటేషన్ లేదని, వార్డులలో పరిశుభ్రత లోపించి పందులు, కుక్కలు , కోతులు సంచారం ఎక్కువై మున్సిపాలిటీ అస్తవ్యస్థంగా తయారైందన్నారు. నిధులు వస్తున్నా అభివద్ది చేయడంలో పాలకవర్గం, అధికారులు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇలాంటి మున్సిపాలిటీ రాష్ట్రంలో ఎక్కడా లేదని, ఇంత దయనీయమైన మున్సిపాలిటీని చూస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బాల సుబ్రమణ్యం, వెంకటయ్య, తరుణ్, నరసింహ యాదవ్, పోరుమామిళ్ల నాయకులు రామయ్య, పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:**



అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి సుకుమారి ఓబులమ్మ, ప్రభావితలు పేర్కొన్నారు. మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట 8వ రోజు సమ్మెలో భాగంగా వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల అనుమతి లేకుండా తాళాలు పగలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. జీతాలు ఇవ్వకపోయినా సమ్మెను కొనసాగిస్తామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాపరమైన హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడతో పాలన సాగిస్తున్నారన్నారు. దానికి వచ్చే ఎన్నికల్లో తగిన ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. పాదయాత్రలో అధికార దాహంతో నెరవేర్చలేని హామీలను జగన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కారం వైపు దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు శారదా, శ్రీవాణి, చిట్టెమ్మ, సుభాషిణి, ఐరగమ్మ, రెడ్డెమ్మ, లక్ష్మీదేవి, నాగమణి, నాగవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవకులుగా పని చేయాలి

**– వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి**

**జమ్మలమడుగు, డిసెంబరు 19, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల పురోగతి గురించి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సీఎం యాప్ అప్‌డేట్ చేసి వంద శాతం పురోగతి సాధించాలని కోరారు. అలాగే డిజిటల్ కియోస్క్ మిషన్స్‌ను కూడా అప్‌డేట్ చేయాలని తెలిపారు. రబీలో సాగు చేసిన అన్ని పంటలకు సర్వే నంబర్లు వారీగా పరిశీలించి పారదర్శకంగా నిష్పక్షపాతంగా పంట నమోదు చేయాలని అలాగే ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది పని చేయాలని కోరారు. రైతులకు అందుబాటులో ఉండి సేవకులుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడలకుఎంపికైన దేవేంద్ర

**రామాపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త:**



2024 మార్చి 23న ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ వరల్డ కప్ షూటింగ్ బాల్ క్రీడలకు మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ బీసీ కాలనీకి చెందిన దేరంగుల దేవేంద్ర ఎంపికయ్యాడు. ఇతను ప్రాథమిక స్థాయి విద్యను బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ప్రాథమిక స్థాయిలోనే విద్య పట్ల మరియు క్రీడల పట్ల ఆసక్తి ఉండేది. ఉన్నత విద్యను జడ్పీహెచ్ఎస్ కొండవాండ్లపల్లె పాఠశాలలో చదివారు. ఇంటర్ విద్యను రాయచోటి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, ప్రొద్దుటూరులో వ్యాయామ విద్యను రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నందు చదివారు. ఆయన ఎంపిక పట్ల రామాపురం మండలం ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. తనకు ఆర్థిక సహకారం అందిస్తే మరిన్ని పథకాలు సాధించి మన మండలానికి మంచి పేరు తెస్తానంటున్నాడు. ఎంపిక పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆర్టీసీ స్థలాల లీజుపై అవగాహన సదస్సు

**పీలేరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:**

కలికిరి ఆర్టీసీ బస్‌స్టేషన్ నందు ఈనెల 21వ తేదీన సమావేశం నిర్వహిస్తామని పీలేరు డిపో మేనేజరు బండ్లకుమార్ తెలిపారు. ఆసక్తిగల పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు సమావేశానికి హాజరు కావాలని సమావేశంలో 629 స్క్వయర్ యార్డ్సు(ఓపెన్‌స్పేస్) ఓఎస్ 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడానికి సంబంధించిన అంశాలపై సందేహాలను మరిన్ని అంశాలకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వ్యాపారస్తులకు వివరిస్తారని తెలిపారు.

## ప్రాజెక్టుల ప్రదర్శనలో సంబేపల్లె హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

**– మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌కు విద్యార్థుల ప్రాజెక్టులు**

**సంబేపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:**




మండల స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రాజెక్టుల ప్రదర్శనలో సంబేపల్లె హైస్కూలు విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం సంబేపల్లె ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో ఉపాధ్యాయులు వ్యక్తిగత కేటగిరిలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయిని ఉమాదేవి ప్రదర్శించిన స్మార్ట్ సోలార్ పవర్ ఆటోమేటిక్ రైల్వే గేట్ ప్రాజెక్టు ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థులు లోహిత్ నాయక్, ప్రసాద్‌లు ప్రదర్శించిన పిరియాడికలి ఆన్ ఆఫ్ మస్కిటో రెవలెంట్ ప్రాజెక్టు ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. 9వ తరగతి విద్యార్థి రేవంత్‌కుమార్‌రెడ్డి ప్రదర్శించిన డయాలసిస్ వర్కింగ్ నమూనా ప్రాజెక్టు ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రాజెక్టుల ప్రదర్శన విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి బాగా దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, రెడ్డిశేఖర్, నబీరసూల్, రవిశంకర్‌లను విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్‌గా పఠాన్ మహ్మద్ అలీఖాన్

**రాయచోటి రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మైనార్టీ విభాగం వైస్ చైర్మన్‌గా రాయచోటి పట్టణానికి చెందిన పఠాన్ మహ్మద్ అలీఖాన్‌ను నియమిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ విభాగం చైర్మన్ షాలీదాదా గాంధీ ఉత్తర్వులు జారీ చేశారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో మైనార్టీల సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి చురుగ్గా సేవలందిస్తున్న పఠాన్ మహ్మద్ అలీఖాన్ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం అన్నమయ్య జిల్లా మైనార్టీ విభాగం వైస్‌చైర్మన్‌గా నియమించారు. అందుకు సంహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్‌చైర్మన్ కొత్వాల్ మహ్మద్ రఫీ, డీసీసీ అధ్యక్షులు షేక్ అల్లాబకాష్, డీసీసీ మైనార్టీ విభాగం ఛైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, డీసీసీ ఉపాధ్యక్షులు దర్బార్ బాషా, జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శి యహియా బాషాలకు పఠాన్ మహ్మద్ అలీఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**పెద్దమండ్యం డిసెంబర్ 19 ప్రభాతవార్త**



తంబళ్ళపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం9 గంటల ప్రాంతంలో జడ్పీటీసి పీరమ్మ రామానా యక్‌తాండాలో గత ఆదివారం గృహప్రవేశంచేశారు. ఆరోజువీలుకాకపోవడంతో మంగళవారం వచ్చారు. అనంతరం తాండా, బండకిందతాండాలో ఇంటింటికి పర్యటించి జగనన్నకుచెపుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోసమస్య లను అడిగితెలుసుకున్నారు. నీటిపైప్‌లైన్. డ్రనేసికాలువలు ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరడంతో ఆసమస్యలను వెంటనే పరిష్కరిచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలకార్యాలయంలో సమావేశంకువసూ పైనుండి ముఖ్యమైనసమాచారం రావడంతో హుటాహుటినబయలుదేరి వెళ్ళిపోయారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, ఎంపిపిపూర్ణచంద్రికిరమేష్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అప్పులు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే

**వేంపల్లె, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం అప్పులు చేయడంలో దొందూ దొందేనని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. గత 67 సంవత్సరాల కాలంలో నెహ్రూ మొదలుకుని మన్మోహన్‌సింగ్ వరకు 13మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.46లక్షల కోట్లు కాగా, 2014 నుండి 2023 వరకు 9ఏళ్ల కాలంలో మోడీప్రభుత్వం చేసిన అప్పు రూ.115లక్షల కోట్లు అన్నారు. రాష్ట్రంలో 58సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలు కాగా వైకాపా ప్రభుత్వంలో చేసిన అప్పు 7లక్షల అరవై ఏడు కోట్ల రూపాయలు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని, రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సీపీని ఓడించి రెండు చోట్లా కాంగ్రెస్ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారం అవుతుందని తులసిరెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సుబ్రహ్మణ్యం, రామక్రిష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, గంగిరెడ్డి పాల్గొన్నారు.

## వంటావార్పుతో నిరసన తెలిపిన అంగన్వాడీ వర్కర్లు

**పులివెందుల, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**



పులివెందుల పట్టణంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో భాగంగా మంగళవారం వినూత్నంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించి అక్కడే వారు భోజనం తిన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు రోజుకు ఒక విధంగా అధికారులు, ప్రజలకు తెలిసేలా నిరసన తెలియజేస్తామని తెలిపారు. పాదయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాము అడుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ పులివెందుల కార్యదర్శి గఫూర్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ నాయకురాలు సలీమా, స్వప్న, సుధా, నాగేశ్వరమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త**



ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పెట్టుకుని పని చేస్తున్నానని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి వినతులను స్వీకరించారు. అనంతరం ప్రజా సమస్యలకు పరిష్కారదిశగా సంబంధిత అధికారులతో చర్చించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఇక ప్రతిరోజు ప్రజాదర్బార్‌ను నిర్వహించి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే కొరముట్ల తెలిపారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, గునిశెట్టి ప్రశాంతి రమేష్, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, రామక్రిష్ణ, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శ్రీరామ్‌వినోద్, వైసిపికి చెందిన వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య, షఫితో పాటు మంగంపేటకు సంబంధించిన ఎపిఎండిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలి

**డిఈఓ శ్రీరామ పురుషోత్తం**

**రాయచోటి, డిసెంబర్19, ప్రభాత వార్త :**



విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ పురుషోత్తం అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ మేళాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. అనంతరం ఉత్తమ ప్రదన్శనలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమమంలో మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ

**అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గం ఎకగ్రీవం**

**రాయచోటి, డిసెంబర్19, ప్రభాత వార్త :**



స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ పెంపొందుతుందని భారత స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర సెక్రటరీ భానుమూర్తి రాజు తెలిపారు. రాయచోటి లోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లాలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ఆధారంగా స్కౌట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా 82 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టన్లు ఈ నూత వర్గ ఎంపికలో పాల్గొన్నారన్నారు. ఈ నూతన కార్యవర్గ ప్రసిడెంట్‌గా జిల్లా కలెక్టర్ గిరీషా పియస్, వైస్ ప్రసిడెంట్‌గా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, చీఫ్ కమీషనర్‌గా శ్రీరామ్ పురుషోత్తంను, జిల్లా కార్యదర్శిగా మడితాటి నరశింహారెడ్డిని, జిల్లా ట్రెజరర్‌గా మార్ల ఓబుల్ రెడ్డిని జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్‌గా విశ్వనాధం, నిర్మల, జిల్లా ట్రైనింగ్ కమీషనర్ గా ఎస్ నాగరాజా రెడ్డి, చంద్రశేన, జిల్లా కమీషనర్‌గా ఉప విద్యాశాఖాధికారి వరలక్షి, అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రసాద్ బాబును, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, రెడ్డెన్న పద్మజ జాయింట్ సెక్రటరీలుగా సులోచన, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమమంలో లీడర్ శకుంతల ఉమ్మడి కడప జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరశింహ రెడ్డి, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ కమీషనర్ లక్ష్మీకర, వివిధ పాఠశాలల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన అంగన్వాడీ టీచర్ల సమ్మె

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



సీఐటీయూ, ఏఐటీయూసీ అర్బన్ సెంటర్‌ల ఆధ్వర్యంలో అంగ న్వాడీల సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. స్థానిక తహాసీల్దార్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను ఉద్దేశించి అంగన్వాడి జిల్లా కార్యదర్శి లక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో మొండి వైఖరి అనుస రించడం మంచి పద్ధతి కాదని, ఎన్నికల ముందు అధికారం కోసం అనేక రకాల అబద్ధాలు చెప్పి అంగన్వాడి వర్కర్లను పర్మినెంట్ చేస్తామన్నావు, 26వేల వేత నాలు ఇస్తానన్నావు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తానని చెప్పి ఈరోజు మాట మార్చి మడమతిప్పి అంగన్వాడీలకు మొఖం చూపించకుండా రూమ్‌లో కూర్చొని రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే వారి సెంటర్లకెల్లి వాలంటీర్లతో సచివాలయ సిబ్బంది తో సెంటర్లు తాళాలు పగులగొట్టి సెంటర్లు నడుపుతామని చెప్పడం సిగ్గుచేటన్నా రు. సాయంత్రం నాలుగు గంటల వరకు ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటీయూ కార్యదర్శి విజయ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు విజయమ్మ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయ కులు మంజుల, అంగన్వాడీలకు మద్దతుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ప్రొద్దుటూరు మహిళాసంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, రాములమ్మ, లక్ష్మిదేవి, ప్రగతిశీల కార్మికసంఘం నాయకులు శ్రీను, హరిత, నాగేంద్ర, యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి రవీంద్రుడు, ఎస్టీయూనాయకులు రషీద్‌ఖాన్, టీచరు గంగ రాజు, ఉపాధ్యాయసంఘం నాయకుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ఎస్ఎఫ్ఐ దేవి డ్రాజు, అంగన్వాడికార్యదర్శి సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, రాజీ, నిర్మల, సునీత, పద్మ, సుబ్బలక్షుమ్మ, యూనియన్ కార్యదర్శి సాల్మన్, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## విజ్ఞానం ప్రతి మానవునికి మానసిక వికాసం కలిగిస్తుంది

**నందలూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త**



పరిసరాల విజ్ఞానం ప్రతి మానవునికి మానసిక వికాసాన్ని కలిగిస్తుందని మండల స్థాయి సైన్స్ ఫెయిర్(కౌసల్) పోటీలను నిర్వహించారు. పోటీల్లో వ్యక్తిగత విభాగంలో జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థిని కె.మేఘ వాటర్ హార్వేస్టింగ్ సిస్టం ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఉపాధ్యాయ విభాగంలో నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రసాయనిక శాస్త్ర ఉపాధ్యాయురాలు విజయ్ కుమారిలు మండలస్థాయి లో గెలుపొంది జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నందలూరు జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసులు, జిల్లా ఆఫ్ కాస్ట్ సమన్వయకర్త రవిశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఫార్మసీ అధ్యాపకునికి జెఎన్‌టియుఎ ఎక్సలెన్స్ అవార్డు

**రాజంపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త**



అన్నమాచార్య ఫార్మసీ కళా శాల అధ్యాపకులు ద్వారకనాథ్‌రెడ్డికి అనంతపురం జెఎన్‌టియు యూనివర్శిటీ ఉత్తమ అధ్యాపకు నిగా అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు పి.ద్వారకనాథ్‌రెడ్డి జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.రంగజనార్దన్, రిజిస్ట్రార్ శశిధర్ నుంచి అవార్డును అందుకున్నారు. ఫార్మసీ రంగంలో పరిశోధన పత్ర ప్రదర్శనలు, పేటెంట్ పుస్తక రచనలు, పిహెచ్‌డి అవార్డులు అన్నివిధాల ప్రతిభ చూపడంతో ఉత్తమ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డిని అభినందించి ఎఐటిఎస్ తరపున ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ ఇచ్చిన అవార్డుతో తనపై బాధ్యత పెరిగిందన్నారు.

## హౌసింగ్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ

**రాయచోటి, డిసెంబర్19, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి హౌసింగ్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు రంగంలోనికి దిగి విచారణ చేపడుతున్నట్లు సమాచారం, ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని హౌసింగ్ పిడి కార్యాలయంలో ఇరువురు వర్క్ఇన్స్పెక్టర్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్న నేపథ్యంలో రమేష్ నాయక్ అనే వర్క్ఇన్స్పెక్టర్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేశారు. ఈ విషయం సోషల్ మీడియాతో పాటు పలు పత్రికలలో వార్తా కథనాలు రావడంతో స్పంధించిన విజిలెన్స్ అధికారులు రాయచోటికి చేరుకొని నారాయణ రెడ్డి పల్లెకు సమీపంలో గల జగనన్న కాలనీలో సిమెంటు, కడ్డీలు, ఇసుక సబ్దిదారులకు పంపిణీ చేసిన విషయాలపై ప్రభుత్వం నుండి ఎంత స్టాక్ వచ్చింది, పంపిణీ జరిగింది అక్రమాలు ఏమైనా జరిగాయా దానికి సంబంధించిన బిల్లులు తదితర విషయాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

## సమస్యల పరిష్కారానికై టీడీపీని గెలిపించాలి

**యువనేత రితేష్‌రెడ్డి**

**బద్వేలు, డిసెంబరు 19 ప్రభాతవార్త :**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే తప్పక టీడీపీని గెలిపించాలని యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లెపల్లెకు రితీష్ అన్న పేరుతో చేపట్టిన పాదయాత్ర మంగళవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. బి.కోడూరు మండంలోని అంకనగొడుగునూరు, మేకవారిపల్లె, మూలవారిపల్లె, సిద్దుగారిపల్లె, గంగిరెడ్డిపల్లె, ప్రభలవీడు, పాతూరు, తిరువెంగళాపురం, పాపిరెడ్డి గ్రామాల మీదుగా బద్వేలుకు చేరింది. ఈ పాదయాత్ర నుద్దేశించి ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో రాష్ట్రం ఎంతో అబివృద్ధి సాధించిందని, నాటి మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప వైసీపీ హయాంలో గ్రామాలకు ఒరిగిందేమి లేదన్నారు. టీడీపీ హయాంలో ప్రశాంతతకు మారుపేరుగా గ్రామాలు ఒక్క ఛాన్స్ పేరుతో జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను మోసగించారన్నారు. మూడు నెలల కాలంపాటు ఈ కష్టాలు మనం అనుభవించవవలసినదేనని అనంతరం టీడీపీ ప్రభుత్వం అధికారపగ్గాలు చేపడుతుందన్నారు. రాబోయే మన ప్రభుత్వంలో గ్రామ గ్రామాన పాదయాత్ర ద్వారా తాను తెలుసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ప్రతిరోజు బటన్లు నొక్కుతూ ప్రజలు అభివద్ధి చెందుతున్నారని పేపర్లలో ప్రకటనలు ఇచ్చుకోవడం తప్ప ఏమి అభివద్ధి చేస్తున్నారో ప్రజలకు అందరికీ తెలిసిందేనాన్నరు. ఇప్పటికే ఈ ప్రభుత్వం పట్ల ఆశ, అంగన్వాడీలు, త్వరలో మున్సిపల్ కార్మికులు కూడా వ్యతిరేకిస్తూ సమ్మెలు చేపడుతున్నారని వాటికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయకపోగా వైసీపీ సభల పేరుతో ప్రజలను మోసం చేస్తూ వచ్చిన నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోను, గ్రామాలలోను సమస్యలు తిష్టవేశాయని, వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటికే ప్రజలు తిరగబడే పరిస్థితి వచ్చిందని, రాబోయే ఎన్నికలలో ప్రజల సహకారంతో టీడీపీ జెండా ఎగురవేస్తాం.

## జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

**బద్వేలు, డిసెంబరు 19 ప్రభాతవార్త :**




ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మున్సిపాలిటీలోని 21వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి అభివద్ది చేసి చూపించారన్నారు. సంక్షేమ పథకాల విషయంలోనే, ఇటు అభివృద్దిలోను ఎక్కడా ఇబ్బంది కలగకుండా అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చె దిశగా ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగిస్తూ కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, వైస్‌చైర్మన్‌లు గోపాల స్వామి, ఏరియా కన్వీనర్ తోట నాగేశ్వరరావు, చెన్నక్రిష్ణారెడ్డి, మండల నాయకులు పెద్ద పోలిరెడ్డి అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఓబుళరెడ్డి, శంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు వీర నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగ ఓబుళరెడ్డి, మౌలాలి, ఆంజనేయులు, గృహ సారుదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మండల మహిళా సమైక్య బృందం ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశీలన

**ఓబులవారిపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లి గ్రామంలో రైతు రత్నమ్మ పొలంలో ఏపీఎం అర్ముగం, ఎంఎస్ అధ్యక్షురాలు రేవతి సీసీలు గోవిందమ్మ, వెంకట సుబ్బమ్మ, రైతు బాబులరెడ్డి, ఎంటీజీ చిన్నరెడ్డన్న, బుల్లెయ్య, బీసీఓ శంకరయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్ర పరిశీలన నిర్వహిం చారు. ఏపీఎం ఆర్ముగం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం రైతుకు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. పంటలో దిగుబడి అధికంగా వస్తుందని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామ రైతు బాలిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని ఘన ద్రవ జీవామృతం చేయడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీ చిన్న రెడ్డన్న, బీసీఓ శంకరయ్య, బుల్లెయ్య, గంగాధర, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

## పంట నాష్టాన్ని పకడ్బందీగా నమోదు చేయాలి

**ఈ క్రాఫ్ లో పంట నమోదు గడువులోగా పూర్తి చేయాలి : జేసి**

**రాయచోటి, డిసెంబర్19, ప్రభాత వార్త :**



జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టాన్ని పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పంజం సెకుమార్ రెడ్డిలు అధికారులకు సూచించారు. మంగళవారం వారు కలెక్టరేట్ లోని స్పందన హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో చాలా వరకు అరటి, వేరువనగ, పంటలు దెబ్బతిన్నాయని వాటి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే రైతు బరోసా కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారికి కావల్సిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయాలని తెలిపారు. రబీ 2023-24 సంవత్సరానికి గాను ఈ క్రాప్ బుకింగ్ నిర్థేశించిన గడువు లోపల పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 16144 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఇప్పటివరకు 10550 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు ఇవ్వడం జరిగిందని ఎక్కడ ఎరువులు కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమమంలో వ్యవసాయ జెడి చంద్రా నాయక్, రవిరాజు, గుణశేఖర్ ఫిళ్ళె వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న టిడిపి నేత గంటా నరహరి

**మన్నూరు ఈద్గాకు 10 లక్షలు అందజేత**

**రాజంపేట అర్బన్, డిసెంబరు 19 ప్రభాతవార్త**



రెండు రోజుల క్రితం ముస్లిం ఆత్మీయ సమావేశంలో మన్నూరు ఈద్గా అభివృద్ధికి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నేత గంటా నరహరి ప్రకటించిన 10 లక్షలను మంగళవారం ఈద్గా పెద్దలకు అందజేశారు. ఇచ్చిన మాటను తక్షణం నెలబెట్టుకున్నారు. ఈ మేరకు గంటా నరహరి ప్రతినిధి మిథిలేష్ మన్నూరు ముస్లిం మైనార్టీ ఈద్గా పెద్దలకు అందజేశారు. దీంతో ఈద్గా కమిటీ పెద్దలు సంతోషం వ్యక్తం చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేతలు మాట్లాడుతూ నరహరి కోసం రాజకీయంగా తాము అంకితభావంతో కృషి చేస్తామన్నారు. దైవ కార్యక్రమం కోసం ఆర్థిక సహాయం అందించిన నరహరికి అల్లా మంచి చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముమ్మడి చిన్నయ్య, జి.ఖాదర్‌బాషా, ఎస్.ఖాదర్‌బాషా(ఉత్తయ్య), షేక్ మహ్మద్‌అలీ, షేక్ జిలానిబాషా, టి.రసూల్‌అహ్మద్, ఎస్.మహబూబ్‌బాషా, అబ్దుల్‌ఖాదర్, షంషీర్, రషీద్, యాసీన్, షేక్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.